
హైదరాబాద్ వార్త



# 'విద్యుత్' తో జరభద్రం!

**-గోదాములు ఇళ్లల్లో జాగ్రత్తలు తప్పనిసరి**
**-అదనపు లోడ్ పడకుండా ఏర్పాట్లు**
**-షార్ట్ సర్క్యూట్ నివారణకు ముందస్తు చర్యలు**
**-రెండేళ్లకోసారి విద్యుత్ తీగల తనిఖీ తప్పనిసరి**



**హైదరాబాద్, మే 20 ,ప్రభాతవార్త:**
ఎండలు మండిపోతున్నాయి..ప్రతిఇంట్లో కూలర్లు,ఏసీల వాడకం ప్రారంభమైంది.తక్కువ ధరలకే మార్కెట్‌లో లభిస్తున్న ఏసీలు,కూలర్లు,ఫ్రిజ్‌లను వాడేందుకు ప్రజలు ఆసక్తి చూపుతుంటారు. ధర తక్కువగా ఉన్న విద్యుత్ పరికరాల వాడకంతో షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశాలున్నాయని హెచ్చరిస్తున్నారు. ఎలక్ట్రికల్ నిపుణులు. వేసవికాలంలో షార్ట్ సర్క్యూట్స్ విద్యుత్ ప్రమాదాలు అధికంగా జరుగుతుంటాయి. మండుతున్న ఎండలకు మంటలు చెలరేగే అవకాశాలు ఎక్కువేనని,కాస్త జాగ్రత్తలు తీసుకుంటే విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూసుకోవచ్చునని విద్యుత్‌శాఖ తనిఖీ అధికారులు తెలుపుతున్నారు. ఎండకాలంలో గోదామలు,ఆఫీసులు,ఇళ్లలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా పలు జాగ్రత్తలు తీసుకోల్సిందేనని పేర్కొంటున్నారు. వేసవిలో ప్రమాదాలు ఎక్కువగా వాణిజ్యకేంద్రాలు,దుకాణాలు, బహుళ అంతస్తులు, గోదాముల్లో జరుగుతుంటాయి. మాల్స్, షాప్స్ మూసివేసేముందు పూర్తిగా విద్యుత్ సరఫరా నిలిపివేయాలని అధికారులు సూచిస్తున్నారు. ఏటా ఇళ్ల,కార్యాలయాల్లో విద్యుత్ వైరింగ్ సిస్టమ్ లైసెన్స్ తీసుకున్న టెక్నిషియన్లతో తనిఖీ చేయించుకుంటే ప్రమాదాలు నివారించవచ్చు. చాలా వరకు ఏళ్ల తరబడి విద్యుత్ తీగలు మార్చకుండా, స్విచ్ బాక్స్‌లు పాతవే వాడుతుంటంతో షార్ట్‌సర్క్యూట్ జరిగే ప్రమాదాలున్నాయని విద్యుత్ అధికారులు తెలుపుతున్నారు.

**వైరింగ్‌లో జాగ్రత్తలు..**
విద్యుత్ వైరింగ్ చేయించేటప్పుడు పూర్తిగా ఐఎస్ఐ ప్రమాణాల సామాగ్రినే ఉపయోగించాలి. ఏవస్తువు వాడేందుకు ఎంత విద్యుత్ అవసరపడుతుందో తెలుసుకుని అందుకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలి. ఉదాహారణకు 10యాంప్స్ విద్యుత్ వినియోగించే చోట 20యాంప్స్ విద్యుత్ బారం పడే పరికరాలు ఉపయోగిస్తే తీగలు కాలిపోయే అవకాశం ఉంది. ఇళ్లలో,ఆఫీసుల్లో అవసరమున్న మేరకు తగిన తోడ్ ఉన్న విద్యుత్ తీగలు ఉపయోగించాలి. నాసిరకం ఎరికరాలు వాడటం వల్ల విద్యుత్ వృధా అవుతుందని గుర్తించాలి. ఇన్సులేషన్ పటిష్టంగా ఉండేలా చూసుకోవాలి. ప్రతి ఇంట్లో చిన్న వాణిజ్య భవనాల్లో న్యూట్రల్ పరికరాల కోసం సరిపడినంత ఎర్త్ ఎలక్ట్రోడ్ ఏర్పాటు చేసుకోవాలి. భూమిలోని తేమ, ఉష్ణోగ్రతపై ఎర్తింగ్ సిస్టమ్ ఆదారపడుతోంది. ఎండాకాంలో రక్షణ పరికరాలు సరిగ్గా పనిచేయాలంటే ఎరి_ంగ్‌ను సరైన పద్దతిలో ఉంచేందుకు నీరు దొడ్డు ఉప్పు ఉపయోగించాలి. గృహాలు, కార్యాలయాల్లో విద్యుత్ వాడేందుకు పిన్నులు, ప్లగ్‌లు, సాకేట్లను మాత్రమే ఉపయోగించాలి. ఒకే స్విచ్ బోర్డ్‌కు ఎక్కువ ప్లగ్‌లు ఉపయోగించడంతో లోడ్ పెరుగుతుంది. ఇళ్లలో కొత్తగా విద్యుత్ ఉపకరణాలు పెట్టేందుకు అవసరమైన కనెక్టడ్ లోడ్ ఉందో లేదో చూసుకోవాలి. అందుకు తగిన ట్లు వైరింగ్ ఏర్పాటు తర్వాతే ఏసీలు, వాటర్స్ హీటర్స్, మైక్రో ఓవెన్ ఇతర ఎలక్ట్రిల్ వస్తువులు ఉపయోగించాలి.

**లోడ్‌కు తగ్గట్టు విద్యుత్ వాడకం ఉండాలి..**
-విద్యుత్ కనెక్షన్ ఉన్నచోట లోడ్ అనుమతి వరకే వినియోగించాలి. పాత విద్యుత్ తీగలున్నా లోడ్ పెరిగితే విద్యుత్ ప్రమాదాలకు ప్రమాదం ఉంటుంది.
-విద్యుత్ వైర్లు ఎండలో లేకుండా చూసుకోవాలి. ఎండ వేడికి తీగలపై ఉన్నరబ్బర్ మెత్తబడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది.
-గృహాలు ఆఫీసుల్లో విద్యుత్ పనులు లైసెన్స్ కలిగిన కాంట్రాక్టర్‌తో చేయించుకోవాలి. తరుచూ తనిఖీలు నిర్వహిస్తుండాలి.
-ఎర్తింగ్ సక్రమంగా ఉండేలా చూసుకోవాలి. ఏదైనా షార్ట్‌సర్క్యూట్ జరిగితే ఎర్తింగ్ ఉండటం వల్ల ఎంసీపీ ట్రిప్ అవుతుంది.
-విద్యుత్ వైరింగ్‌ను 4.చ.మిల్లీ మీటర్ మందం కలిగిన తీగలు,విద్యుత్ స్విచ్ బాక్స్‌లు మాత్రమే వినియోగించుకోవాలి.
-అతుకులు లేని విద్యుత్‌తీగలు వాడాలి. అతుకులు గల విద్యుత్‌తీగలు వాడితే విద్యుత్ సరఫరాలో భారం పెరిగినప్పుడు స్పార్స్‌వచ్చి విద్యుత్ ప్రమాదాలకు కారణమవుతాయి.

# డబ్బుల ఉద్యోగాలు..'సాఫ్ట్' దోపిడీ..!

**-నిరుద్యోగుల ఆశలే అక్రమార్కుల పెట్టుబడి**
**- మాయమాటలతో బజారుకీడుస్తున్న సాఫ్ట్‌వేర్ కంపెనీలు**
**- నకిలీలను గుర్తించని నగర పోలీస్ యంత్రాంగం**
**- ఇటీవల గచ్చిబౌలిలో రూ.4కోట్ల మేర వసూళ్లు**

**హైదరాబాద్, మే20, ప్రభాతవార్త:**
ఉద్యోగాలు చేస్తే డబ్బులొస్తాయనేది ఒకప్పటి మాట..నేడు డబ్బులిస్తేనే ఉద్యోగాలనేది ప్రస్తుత ట్రెండ్ నడుస్తోంది. ఇదే అదను చూసి కొంతమంది మీతిమీరిన తెలివిని ప్రదర్శించి సూట్‌బూట్‌తో టిక్‌టక్కుగా తయారై బిల్డప్‌లు ఇస్తూ మోసాలకు ఎగబడుతున్నారు. వేలు, లక్షలు కోట్ల రూపాయాలను దోపిడీ చేసి చెక్కేస్తున్నారు. నగరంలో ఒక ట్రెండా వందాలాది సంస్థలు ఇలాంటివే ఉన్నాయి. వీటిని గుర్తించే పోలీస్ యంత్రాంగం రాజకీయ నేతల ఒత్తిడేమో, చేతివాటలమో తెలియదు కానీ పట్టించుకుకుండా ఉండడం ఏంటి?.. ప్రభుత్వాలకు తెలియకుండా సంస్థలు నడుపుతున్నారంటే ముమ్మాటికీ పోలీసుల వైఫల్యమే.. సమాజంలో ఏం జరిగినా ప్రభుత్వం బాధ్యతనే. ఇటీవల గచ్చిబౌలిలో ఫ్యూరోఫెల్ క్రియేషన్, ఐటి సొల్యూషన్ పేరిట కంపెనీ ఏర్పాటు చేసి నిరుద్యోగుల నుంచి సుమారు రూ. 4కోట్లు కొల్లగొట్టాడు. ఘటన జరిగాక పోలీసులు విచారిస్తే కంపెనీయే లేదని తెలియడంతో అవాక్కయ్యారు. అంతకు ముందు ఆరు నెలల క్రితం హైటెక్‌సిటి, ఏడాది క్రితం జూబ్లీహిల్స్‌లో మరో ఐటీకంపెనీ. ఇలా ఎన్నాళ్ల మోసపోవాలి. ఇంకేన్ని కోట్లు ముట్టచెప్పాలనే ఆవేదన. ఇలాంటి డొల్లా ఐటీ కంపెనీలు ఇంకెన్నో ఉండొచ్చనే అనుమానాలు లేకపోలేదు. ఏదైన ఘటన జరిగాక బాధితులు ఫిర్యాదు చేస్తేనే వెలుగుచూస్తున్నాయి. ముందస్తు చర్యలు చేపట్టి నిరుద్యోగులు, ప్రజానీకాన్ని అప్రమత్తం చేయాల్సిన పోలీసులు మోసపోయాక విచారించి కేసులు నమోదు చేయడంపై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి.

**మోసపోయేవారికి బాధ్యులెవరు?**
ఒక ఐటీ కంపెనీ స్థాపించాలన్నా ఎన్నో నిబంధనలు, అనుమతులు ఉండాలి. కానీ ఇవేమి లేకుండానే నాలుగైదు కంప్యూటర్లను ఏర్పాటు చేసి ప్రచారం చేస్తున్నారు. ఈజీగా డబ్బులు సంపాదించేందుకు అమాయకులైన వారికి డబ్బుల వలవేసి జల్సాలకు పాల్పడుతున్నారు. బాధితులు చెబితినే మోసాలు వెలుగులోకి వస్తున్నాయి. అప్పటి వరకు వాటి కలాపాలు ఏంటనేది బయట ప్రపంచానికి తెలియని పరిస్థితి నగరంలో దాపరించింది. బాస్‌ల వేధింపులున్నాయా? జీతాలు సమాయానికి వస్తున్నాయా? ఇంకేమైనా సమస్యలనేవి కూడా గుర్తించాల్సిన అవసరం ఉంది. కొంతమంది చెప్పుకుంటే పరువుపోతుందని లోలోపల బాధను దిగమింగుకుని బతికున్న లేన్నట్లుగా జీవితాన్ని గడుపుతున్నారు. వ్యక్తిగత వ్యవహారాలైతే ప్రజల బాధ్యత. మరీ బహిరంగంగా దర్జాగా ఐటీ కంపెనీలు ఉంటే ప్రభుత్వాన్ని, పోలీసులను నమ్మాల్సి వస్తుంది. వారి అనుమతి లేకుండా ఎలా ఉంటుందనే ఆశ్రయిస్తుంటారు. పోలీసులకు తెలియకుండా ఉండదని, జెన్యూన్ కంపెనీగా పరిగణించాల్సిన సందర్భంగా ఉంటుంది. మోసపోయేవరకు నకిలీ అనేది తెలియదంటే వారి వైఫల్యాలే ప్రధాన కారణాలనే చెప్పకనే తెలుస్తుంది. అంతేకాకుండా జీహెచ్‌ఎంసీ అనుమతి లేనిది వదిలిపెట్టరు. ఏటా ట్యాక్స్‌లు తీసుకున్నప్పుడు వాటిపై ఆరా తీస్తే అమాయకులు మోసపోయేవారు కాదు కదా అనే విమర్శలు వినిపిస్తున్నాయి. గచ్చిబౌలిలో అసలు సంస్థకూడా లేకుండా సుమారు వంద మందికిపైగా రూ.2లక్షల చొప్పున వసూలు చేశారనేది పోలీసుల విచారణలో వెలుగులోకి వచ్చింది.

**అసలు పోలీసులు ఏం చేయాలి?**
ఆయా క్షేత్రస్థాయిలో పోలీసులు కొత్తగా ఏర్పాటైన సంస్థలపై నిఘా ఏర్పాటు చేయాలి. వారి కలాపాలు ఏంటి? ఉద్యోగుల సమస్యలను ఆరా తీయాలి. ప్రతీ సమాచారం తెలుసుకోవాలి. నెలకోకసారి నేరుగానే కాకుండా రహస్యంగా పరిశీలిన చేయాల్సిన అవసరం పోలీసుల విధులపైనే ఉంది. ఏదో గాలికొదిలేసినట్లుగా ఉంటే నష్టపోయేది సాధారణ జనాలనే గుర్తించుకోవాలి. ప్రజల భద్రత కాపాడిల్సిన పోలీసులు ఘటనలు జరిగాక పునారవృత్తం కాకుండా మరింత అప్రమత్తం కావాలని పలువురు మేధావులు సూచిస్తున్నారు. కేవలం కేసులు, విచారణలు అంటే అప్పటి వరకు పరిమితమవుతాయి. అలాంటి వాటిపైన వేటసాగించి నకిలీ కంపెనీలను వెలుగులోకి తీసుకరావడంతో నమ్మకం ఏర్పడుతుంది. బోర్డులు లేని వాటిని గుర్తించాల్సిన అవసరం ఎంతో ఉంది. ఈ మద్యకాలంలో గుట్టుచప్పుడు కాకుండా అలా నడిపిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. సంపన్న ప్రాంతాలే కాకుండా మిగత చోట్ల కూడా ఇవి ఉన్నాయనేది తెలుస్తుంది. గచ్చిబౌలి ఘటనలో ముందస్తుగా గుర్తిస్తే అమాయకులు నష్టపోయే వారు కాదా అని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# 25న సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష

**-95 పరీక్షా కేంద్రాలు.. 43,676 మంది అభ్యర్థులు**
**-పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేలా పకడ్బందీ ఏర్పాట్లు**
**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి, డిఆర్‌వో వెంకటాచారి తదితరులు

**హైదరాబాద్, మే 20,ప్రభాతవార్త:**
ఈనెల 25 ఆదివారం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షను సాఫీగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అందుకు పకడ్బందీ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మంగళవారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో గల సరోజిని నాయుడు వనిత మహావిద్యాలయలో యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణపై సూపర్వైజర్లు, రూట్ ఆఫీసర్లు, అబ్జర్వర్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షను ఎంతో జాగ్రత్తగా, సాఫీగా, ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు. హైదరాబాద్ లో 95 పరీక్షా కేంద్రాలలో 43,676 మంది అభ్యర్థులు సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష రాస్తున్నారని తెలిపారు. పేపర్ 1 ఉదయం 9.30 గంటల నుండి ఉదయం 11.30 గంటల వరకు,పేపర్ 2 మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. యూపీఎస్సీ నిబంధనల మేరకు పరీక్ష కు 30 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేట్లు మూసి వేయడం జరుగుతుందన్నారు. కావున కేంద్రానికి ఉదయం 9.00 గంటలకు, మధ్యాహ్నం 2.00 గంటలలోపే అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆ తర్వాత వచ్చిన వారికి అనుమతి ఉండదన్నారు. గుర్తింపు కార్డు లేని వారిని ఎవరిని కూడా పరీక్ష కేంద్రంలోకి అనుమతించకూడదని, అనుమతి లేని వ్యక్తులు పరీక్షా కేంద్రాల్లో లేకుండా చూడాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి ఎట్టి పరిస్థితుల్లో కూడా ఎలక్ట్రానిక్ పరికరాలు, క్యాలిక్యులేటర్లు, సెల్ ఫోన్, పెజర్స్, బ్లూ టూత్, పెన్ డ్రైవ్స్, స్మార్ట్ వాచ్, ప్రోగ్రామ్ డివైస్, ఎలక్ట్రానిక్ గాడ్జెస్, ఎలక్ట్రానిక్ వస్తువులకు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి లేదన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద జామర్ ఏర్పాటు చేయాలన్నారు. పరిశుభ్రమైన టాయిలెట్స్, త్రాగునీరు ఉండేలా చూడాలని, ప్రతి పరీక్షా కేంద్రంలో అన్ని సౌకర్యాలు ఉండేలా ముందుగానే పరీక్ష కేంద్రం సూపర్వైజర్లు పరిశీలించి నివేదిక సమర్పించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద వస్తువుల భద్రత కోసం ఎలాంటి స్టాక్ రూమ్ లు ఏర్పాటు చేయడం లేదని ఇది గమనించి అభ్యర్థులు ఎవరు కూడా బ్యాగులు, ఎలక్ట్రానిక్ గూడ్స్ తో పాటు ఇతర వస్తువులను పరీక్ష కేంద్రానికి తీసుకురావద్దని కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రంలోనికి పెన్, పెన్సిల్, ఐడి కార్డ్, అడ్మిట్ కార్డ్ ఫోటోగ్రఫీ మాత్రమే అనుమతించబడును.జిల్లా రెవెన్యూ అధికారి ఈ.వెంకటాచారి యూపీఎస్సీ పరీక్ష నిర్వహణ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సమావేశంలో డిఆర్‌ఓ ఈ. వెంకటాచారి అడిషనల్ డిసిపి ట్రాఫిక్ తేజావత్ రాందాస్, ఆర్డీఓ సాయిరాం, మల్కాజ్‌గిరి ఏసిపి చక్రపాణి, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు

# దిగొచ్చిన మెట్రో..!

**-పెంచిన టికెట్ ధరలపై 10 శాతం రాయితీ**



**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త**
హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు అదిరిపోయే వార్త. పెంచిన మెట్రో రైలు ఛార్జీలు మెట్రో రైలు యాజమాన్యం సవరించింది. పెంచిన మెట్రో టికెట్ ధరలపై 10 శాతం రాయితీ కల్పిస్తూ ఎల్ అండ్ టీ మెట్రో నిర్ణయం తీసుకుంది. ఈ రాయితీలు మే 24వ తేదీ నుంచి వర్తించనున్నాయని ప్రకటన విడుదల చేసింది.వారం రోజుల క్రితం మెట్రో ఛార్జీలను పెంచుతూ హైదరాబాద్ మెట్రో రైలు యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఆ పెంచిన ఛార్జీలు ఈ నెల 17 నుంచి అమల్లోకి వచ్చాయి. గతంలో ఉన్న టికెట్ ధరకు కనిష్ఠంగా రూ.10 నుంచి రూ.12, గరిష్ఠ టికెట్ ధర రూ.60 నుంచి రూ.75గా సవరించారు. ఈ ఛార్జీలను కిలోమీటర్ల వారీగా పెంచారు. మెట్రో ఛార్జీలు పెంచిన దగ్గరి నుంచి ప్రయాణికులు, విపక్షాల నుంచి ధరలను తగ్గించాలని డిమాండ్‌లు వచ్చాయి. దీంతో పెంచిన ఛార్జీలను 10 శాతం తగ్గిస్తూ మెట్రో యాజమాన్యం తాజాగా నిర్ణయం తీసుకుంది. కాగా, మెట్రో టికెట్ ధరలు పెంచడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. ఎట్టకేలకు దిగొచ్చింది ఎల్ అండ్ టీ మెట్రో పెంచిన ధరలపై 10 శాతం రాయితీ ప్రకటించింది. మెట్రో యాజమాన్యం తాజా నిర్ణయం పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమపై భారం పడకుండా 10 శాతం రాయితీ ప్రకటించినందుకు ఎల్ అండ్ టీ సంస్థకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు ప్రయాణికులు. ప్రస్తుతం మెట్రో సేవలు హైదరాబాద్ మెట్రో రైల్(హెచ్‌ఎంఆర్‌ఎల్), ఎల్ అండ్ టీ మెట్రో రైల్ హైదరాబాద్ లిమిటెడ్(ఎంఆర్ హెచ్ ఎల్) ఆధ్వర్యంలో పీపీపీ మోడల్లో నడుస్తున్నాయి. 2017 నవంబర్ 28న ప్రారంభమైన హైదరాబాద్ మెట్రో 67 కి.మీ. మార్గంలో రోజుకు సుమారు 5 లక్షల మంది ప్రయాణికులకు సేవలందిస్తోంది. అయితే, కొవిడ్ టైంలో ప్రయాణికుల సంఖ్య తగ్గడం, ఆపరేషనల్ ఖర్చులు పెరగడంతో మెట్రో అప్పులు రూ.6,598 కోట్లకు చేరడంతో టికెట్ల రేట్లు పెంచక తప్పట్లేదని అధికారులు చెబుతున్నారు.

**ఇటీవల పెరిగిన మెట్రో ఛార్జీలు ఇలా..**
మొదటి 2 కి.మీ. వరకు రూ. 12
2 నుంచి 4 కి.మీ. వరకు రూ. 18
4 నుంచి 6 కి.మీ. వరకు రూ. 30
6 నుంచి 9 కి.మీ. వరకు రూ. 40
9 నుంచి 12 కి.మీ. వరకు రూ. 50
12 నుంచి 15 కి.మీ. వరకు రూ. 55
15 నుంచి 18 కి.మీ. వరకు రూ. 60
18 నుంచి 21 కి.మీ. వరకు రూ. 66
21 నుంచి 24 కి.మీ. వరకు రూ. 70
24 కి.మీ. నుంచి ఆపై దూరానికి రూ. 75

## సత్కార్యాలు భగవంతుని సన్నిధి చేరడానికే : శ్రీ అహోబిల జీయర్‌స్వామి



తిరుమల శ్రీవేంకటేశ్వరుని దిశానిర్దేశం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న శ్రీ జీయర్‌స్వామి, రమణాచారి, గోవిందదాసు, గౌరీశంకర్ తదితర అతిథులు

**నాంపల్లి, మే 20 ప్రభాతవార్త :** ప్రతీరోజు మనం చేసే సత్కార్యాలు, భగవన్నామస్మరణ, ఆలపించే సంకీర్తనలు, సకల పూజా పునస్కారాలు కేవలం దైవచింతనతో ఆ భగవంతుని సన్నిధి చేరడానికి తప్ప మరేయితర ఆపేక్షలకు తావుండకూడదని పరమపూజ్య, పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ అహోబిల జీయర్‌స్వామి ఆశీ ప్రసంగంలో సెలవిచ్చారు. శ్రీ వెంకటేశ్వర మహామంత్ర పీఠం ఆధ్వర్యంలో నాంపల్లి తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో ఆచార్య టి.గౌరీశంకర్ సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శ్రీ జీయర్ స్వామి ముఖ్యఅతిథి తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి, విశిష్ట అతిథి ఎం.జి.గోపాల్, పీఠం వ్యవస్థాపకులు పుల్లగూర్ల సాయిరెడ్డి (గోవిందదాసు), సురేఖ తదితరులతో కలిసి గోవింద దాసు అందించిన తిరుమల శ్రీవేంకటేశ్వరుని దిశానిర్దేశం - శ్రీ వేంకటేశ్వర స్వామివారి 700 దివ్యలీలలు రెండవ సంపుటిని ఆవిష్కరించి మంగళాశాసనములు అందించి ఆశీప్రసంగం కావించారు. ఈలోకంలో మద్వితా.. అంటే ఉన్నదొక్కటేనని.. ఆతత్వం తెలుసుకోగలగాలన్నారు. తత్వాన్ని మనం మధనం చేయక్కర్లేదు .. వేదమే తెలియజేసింది.. దాన్ని సాక్షాత్కరించుకొన్న వారంతా తత్వమేమిటో చెప్పేశారని అన్నారు. ఆకోవకు చెందిన గోవిదదాజు భగవన్నామస్మరణలో తానొక్కడే తరించడం కాకుండా అందరితో గోవిందనామం వ్రాయించడం, ధ్యానం చేయించడంలాంటి ఎన్నో గొప్పకార్యాలు నిర్వహించడం హర్షదాయకమన్నారు. ఈనాడు అన్నమాచార్య సంకీర్తనలను గానం చేసిన వారంతా ఎంతో అద్భుతంగా భక్తిప్రపత్తులతో తన్మయులై ఆలపించి భక్తిమార్గంలో పయనింప జేశారని వారికి, స్వామివారి లీలలతో పుస్తకాన్ని అందించిన గోవిందదాసు కు మంగళాశాలసనాలు అందించారు. డా. కె.వి.రమణాచారి ముఖ్యఅ తిథి సందేశంలో గోవిందదాసు ఈ పుస్తకాన్ని విడుదల చేయడం స్వామి వారి నిర్దేశమని, స్వామివారి దివ్యలీలల పేరిట స్వామి లీలావిలాలన్నీ చెప్పే పుస్తకమని అభివర్ణించారు. సామాజికస్థితి సంసారికబంధంలో ఉం టూ దివ్యతత్వాన్ని ఆరాధిస్తూ, స్వామివారిని పూజిస్తూ స్మరిస్తూ భక్తిత త్వరతతో రథం నడుపుతూ మహామంత్రి పీఠంపెట్టి పత్రిక నడుపుతూ శ్రీనివాస కళ్యాణాలు, నమో శ్రీవేంకటేశాయ ఏడుకోట్ల జపాలను ప్రతీ సంవత్సరంచేస్తూ 16ఏళ్లపాటు 111కోట్ల జపాలుచేసి భగవంతుని సేవలు చేస్తున్న సాయిరెడ్డి గోవిందదాసుకు ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. చివరిగా అన్నమాచార్య కీర్తనల బృందగానం పోటీల్లో విజేతలకు బహు మతలను ప్రదానం చేశారు.

**పెళ్లి సంబంధాల పేరుతో మోసం చేస్తున్న మహిళల అరెస్ట్**
**కంటోన్మెంట్, మే 20 ప్రభాతవార్త:** పెళ్లి సంబంధాల పేరుతో మోసానికి పాల్పడుతున్న ఇద్దరు మహిళలని మహంకాళి పోలీసులు అరెస్ట్ చేశారు. ఓ దిన పత్రికలో పెళ్లి సంబంధాల పేరుతో తప్పుడు ప్రకటనలు ఇస్తూ అమాయకులను మోసం చేస్తూ కొన్ని సంవత్సరాలుగా వ్యవహారం నడుపుతున్న ఇద్దరు మహిళలను మహంకాళి పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. ఖమ్మం జిల్లా మధిర జామాపురంకు చెందిన 80 సంవత్సరాల వయసున్న చిన్న కొండయ్య వైద్యుడిగా పని చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సరస్వతి, స్వాతిలు ఓ దినపత్రికలో ఇస్తున్న తప్పు డు పెళ్లి ప్రకటనలను చూసి వైద్యుడు చిన్న కొండయ్య వాళ్లను ఆశ్రయించాడు. పెళ్లి సంబంధాల పేరుతో చిన్న కొండయ్యను నమ్మించి అతని నుండి 1,77,000 రూపాయలు కాజేసినట్లు చిన్న కొండయ్య పోలీసు లకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేసు నమోదు చేసిన మహంకాళి పోలీసులు సరస్వతి, స్వాతిలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గతంలో ఇదే మాదిరిగా పెళ్లి సంబంధాల పేరిట తప్పుడు ప్రకటనను ఇచ్చి చాలామందిని మోసం చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఇలాంటి తప్పుడు ప్రకటనలు ఇచ్చే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

## ప్రధానోపాధ్యాయులు నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలి

**- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**



హైదర్షాకోట్‌లో జరుగుతున్న రంగారెడ్డి జిల్లా ప్రధానోపాధ్యాయుల శిక్షణా శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్ నారాయణరెడ్డి.

**నార్సింగి, మే 20 ప్రభాతవార్త :** ప్రధానోపాధ్యాయులు నాయత్వ లక్షణాలు, సాంకేతిక విద్యపై అవగాహనను పెంచుకోవావలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గండిపేట మండల పరిధిలోని హైదర్షాకోట్‌లో జరుగుతున్న ప్రధానోపాధ్యాయులు, సాంఘీక, ఉర్దూ భాషా ఉపాధ్యాయుల శిక్షణా శిబిరంను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ సాంకేతిక విద్యాలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులను బోధనాభ్యాసన ప్రక్రియలో ఉపయోగించి విద్యార్థులు నాణ్యమైన విద్యను బోధించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యలు చదివిన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని విద్యార్థులకు మెరుగైన విద్యను బోధించేందుకు నిరంతరం శ్రమిస్తుంటారన్నారు. రాజధాని శివారు ప్రాంతాలలో చాలా వరకు సర్కారు బడుల్లో రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదల బిడ్డలే వస్తున్నారని, వీరికి అత్యాధునికమైన పద్దతులలో విద్యాబోధన చేసి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత గురువులపై ఉందన్నారు. ప్రభుత్వ బడుల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని, కార్పోరేట్ స్థాయిలో సౌకర్యాలు కల్పించి, విద్యను అందించేందుకు ప్రణాలికలు రూపొందించిందన్నారు. ఈ సంవత్సరం సర్కారు బడులలో చదవిన విద్యార్థులు కార్పోరేట్ విద్యార్థులకంటే అధికంగా మార్కులు సాధించడం ఆనందంగా ఉందన్నారు. ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు ఉత్తమ విద్యను బోధించేందుకు ఉపకరిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి సుశీందర్‌రావ్, ఎంఇఓ విజయ్ కుమార్, రీసోర్స్ పర్సన్‌లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాతబస్తీ బోయిగూడలో అగ్ని ప్రమాదం



చెప్పుల గోదాం నుంచి మంటలు వ్యాపిస్తున్న దృశ్యం

**చార్మినార్,మే 20 ప్రభాతవార్త :**
హైదరాబాద్ పాతబస్తీ ఛత్రినాక బోయిగూడలోని ఓ చెప్పుల గోదాంలో మంగళవారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం జరిగింది.శంకర్‌లాల్ అనే వ్యాపారి బోయిగూడలోని జి ప్లస్ రెండు భవనంలోని రెండవ ఫ్లోర్‌లో చెప్పుల గోదాంను నిర్వహిస్తున్నాడు.మధ్యాహ్నం మూడు గంటల సమయంలో గోదాం నుంచి మంటలు వ్యాపించాయి.సమాచారం అందుకున్న ఛత్రినాక పోలీసులు ఫైర్ ఇంజన్లు రప్పించి మంటలను ఆర్పివేశారు.ఈ సంఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు.ఎంత ఆస్థి నష్టం జరిగింది వివరాలు తెలియవలసి ఉంది.ఈ కేసును ఛత్రినాక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

## నేడు దిల్‌షుక్ నగర్ డిపోలో డయల్ యువర్ డిఎం కార్యక్రమం : డిపో మేనేజర్ సమత

**మలక్ పేట ,మే 20, ప్రభాతవార్త:** దిల్ షుక్ నగర్ ఆర్టీసీ డిపోలో ఈనెల 21వ తేదీ బుధవారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ సమత ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రయాణికులు తమ సలహాలు, సూచనలు, ఫిర్యాదులను ఫోన్ నెంబర్ 9959226137 లలో సంప్రదించి తమకు తెలియజేయాలని పేర్కొన్నారు.

## అగ్ని ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళి



గుల్జార్ హౌస్ వద్ద జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళులర్పిస్తున్న వ్యాపారస్తులు

**మలక్ పేట ,మే 20, ప్రభాతవార్త;** మలక్ పేట శ్రీకృప మార్కెట్ హోల్ సేల్, రిటైల్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మలక్ పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్ లో గుల్జర్ హౌస్ వద్ద ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన వారికి సంతాపం వ్యక్తం చేస్తూ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు చిక్కా చంద్ర మోహన్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో పలువురు మృతి చెందడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## దళితుల సంక్షేమానికి కృషి : బాబు శ్రీనివాస్


బాబు శ్రీనివాసులు సన్మానిస్తున్న రవికుమార్ తదితరులు

**మలక్ పేట ,మే 20, ప్రభాతవార్త:** మలక్ పేట్ దళిత సేవా సంఘం అధ్యక్షునిగా బాబు శ్రీనివాస్ రెండవసారి ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా ఓల్డ్ మలక్ పేట్ లో జరిగిన కార్యక్రమంలో ఆయనను పలువురు నాయకులు పుష్పగుచ్చాలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం బాబు శ్రీనివాస్ మాట్లాడుతూ దళితులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ చౌకీ రవికుమార్, భారతీయ జనతా పార్టీ నగర కార్యదర్శి చీపురు రాజారావు గౌడ్, నాయకులు మొహమ్మద్ గౌస్, గద్దం నరేందర్, విజయ్ కుమార్, రాజేష్, మోహన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో వాసవి క్లబ్‌లు


జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సేఫ్టీ గ్రిల్స్‌ను ప్రారంభిస్తున్న వాసవీ క్లబ్ నాయకులు

**వనస్థలిపురం. మే. 20.ప్రభాతవార్త :** వనస్థలిపురం కాంప్లెక్స్ లో గల జిల్లాపరిషత్ హైస్కూల్ లో నూతనంగా నిర్మించిన రెండు అంతస్తుల భవనానికి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సేఫ్టీ గ్రిల్స్ ను వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు వి.ఎన్. ఇరుకుళ్ల రామకృష్ణ ప్రారంభించారు. ప్రాజెక్టు చైర్మన్ అత్తులూరి మల్లికార్జున్ రావు అధ్యక్షతన సమాజానికి ఉపయోగపడే పర్మినెంట్ ప్రాజెక్ట్ కోసం ఫండ్ ఏర్పాటు చేసి ప్రతి ఏటా వాసవి క్లబ్ అధ్యక్షుడు కి లక్ష రూపాయలు అందజేయబడతాయి. జిల్లా పరిషత్ హైస్కూల్ హెడ్ మాస్టర్ దుర్గాలత అభ్యర్థన మేరకు విద్యార్థుల భద్రత కోసం సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి మోహన్, అల్వాల మురళీధర గుప్త,ఉషారాణి, దూరయ్య,మర్యాల చంద్రమోళి గుప్త, నీలా విజయలక్ష్మి, వినయ సంతోషావేణుమాధవ్,అల్లాడి పరమేశ్వర,కోతమాసు రమేష్, బాదం జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్కుల అభివృద్ధికి కృషి : లచ్చిరెడ్డి


వివేకానంద పార్కులో వాటర్ బోర్ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు

**వనస్థలిపురం. మే. 20.ప్రభాతవార్త :** బి.యన్.రెడ్డి. నగర్ డివిజన్‌లో పార్కుల అభివృద్ధి కి కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని యన్.జి.ఓ. కాలనీలో గల వివేకానంద పార్కులో రూ.8 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న వాటర్ బోర్ పనులను కార్పొరేటర్ లచ్చిరెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్కులో పాదచారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జగన్ రెడ్డి, శ్రీధర్ రావు,వీరస్వామి గౌడ్,శరత్ కుమార్,జైపాల్ రెడ్డి, నర్సింహా రెడ్డి,వెంకట్ రెడ్డి, సుధీర్,తదితరులు పాల్గొన్నారు.



బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడ పరిధిలో ఉన్న బస్తీ దవాఖానాను సందర్శించి సమస్యలు తెలుసుకున్న కమీషనర్ పి.సరస్వతి (సరూర్‌నగర్, ప్రభాతవార్త)

## ధ్యానం ప్రభుత్వమే కొనుగోలు చేయాలి : మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

-ధ్యానంను ప్రైవేటు వ్యక్తులకు కొనుగోలు చేయొద్దు

**తుర్కయంజాల్ మే 20,ప్రభాతవార్త :** రైతుల నుంచి ప్రభుత్వమే ధ్యానం ను కొనుగోలు చేయాలని భువనగిరి బిజెపి మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ తొర్రూరు లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భాజపా పుర అధ్యక్షులు ఎలిమినేటి నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. రైతుల వద్ద ఉన్న ధ్యానం ను ప్రైవేటు వ్యక్తులకు రూ.1700 కు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, ప్రభుత్వం కొంటే 2300 అని, 600 రూపాయలు రైతులకు ఒక్క బస్తా కు నష్టం కలుగుతుందని, ఇక్కడ కనీస సౌకర్యాలు కూడా లేవని ధాన్యం కొనుగోలు కోసం రైస్ మిల్లర్లు ముందుకు రాకపోవడంతో రైతులు చాలా అవస్థలకు గురవుతున్నారు. సత్వరమే ప్రభుత్వం ధ్యానం ను కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు.


జిల్లా బిజెపి అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్, రాష్ట్ర బిజెపి క్రమ శిక్షణా కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్, జిల్లా కార్యదర్శి పోరెడ్డి అర్జున్ గౌడ్ , మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్, బచ్చిగళ్ళ రమేష్, కొంద్రు పురుషోత్తం, అర్జున్ గౌడ్, కొత్త రామ్ రెడ్డి, బల్దేవ్ రెడ్డి , బాలకృష్ణ గౌడ్, కొంతం బల్ రెడ్డి, నక్క రవీందర్ గౌడ్ , జ్ఞానేశ్వర్, రవీందర్ రెడ్డి, బాలకృష్ణ గౌడ్, రైతులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి

- ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి

**వనస్థలిపురం. మే. 20.ప్రభాతవార్త :** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా, ఎఐటీయూసీ ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ మండల సమితి ఆధ్వర్యంలో, నియోజకవర్గ అధ్యక్షులు బోయపల్లి రాములు గౌడ్ అధ్యక్షతన వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ ప్రాంగణంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కామ్రేడ్ సామిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ దేశంలో 105 సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన ఏఐటీయూసీ, సంపూర్ణ దేశ స్వాతంత్రంతో పాటు కార్మికుల సంక్షేమం కోసం అనేక పోరాటాల ద్వారా సాధించిన 42 కార్మిక చట్టాలను, కేంద్రంలోని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు లాభదాయకంగా మారుస్తూ వాటిలో 28 చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చిన విధానం కార్మికుల శ్రమను దోచుకునే విధంగా ఉందని విమర్శించారు. ముఖ్యంగా, కార్మికులు సాధించుకున్న 8 గంటల పని దినాల తిరిగి, 12 గంటల పని విధానం విధించడం తగదన్నారు. అలాగే, రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నల్ల చట్టాలను పూర్తిగా రద్దు చేయాలని, రైతు పండించిన పంటకు రైతులే గిట్టుబాటు ధరలను నిర్ణయించేలా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు .. మునిసిపల్ ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రమావత్ సక్రు .. సీపీఐ హయత్ నగర్ మండల కార్యదర్శి ఎస్. శ్రీదేవి .. సహాయ కార్యదర్శి మత్రి శోభన్ .. మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె. సుజాత .. మెడికల్ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి సభ్యురాలు భాగ్యమ్మ .. బీటీసీ రాష్ట్ర సమితి సభ్యులు ఎం. కృష్ణ .. ఏఐటీయూసీ మండల కార్యదర్శి జి. నాగరాజు, శ్రీను, కిరణ్ , జ్యోతి,మంగ,జయంత్, అంకన్న, క్రిష్ణ తోపాటు కార్మిక శ్రేణులు,పాల్గొన్నారు.



ఏరియా ఆసుపత్రి ఆవరణలో సమ్మె చేస్తున్న కార్మికులు.

## రూ.1.86 కోట్లతో బైపాస్ రోడ్డు పనులు : రజిత పరమేశ్వర్‌రెడ్డి

**ఉప్పల్, మే 20 ప్రభాతవార్త :** ఉప్పల్ ప్రధాన రహదారిపై ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రత్యామ్నాయంగా బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు స్థానిక కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ హరిలాల్, డిఇ వెన్నెలగౌడ్, ఎఇ మౌనిక తదితరులతో కలిసి బైపాస్ రోడ్డు పనులు పరిశీలించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వాహనదారులకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. సకాలంలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని కోరారు. మెట్రో మాల్ నుంచి ఏషియన్ సినిమా వరకు కొత్త రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. పనులు నాణ్యతతో చేయాలని, ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా రహదారిలో పర్యటించి పలు సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ నేతలు అంజిరెడ్డి, రత్నం, చంద్రారెడ్డి, బిక్షపతి, సత్తిరెడ్డి, రాకేష్‌రెడ్డి, బల్వంత్‌రెడ్డి, హనుమంతరెడ్డి, బొడిగె మల్లేష్, వీరప్ప, వీరయ్య, తిరుపతి, తుమ్మల రాజేందర్‌రెడ్డి, సునీత, సల్ల ప్రభాకర్‌రెడ్డి, ప్రమోద, సువర్ణ, పీరంబి, సుమలత, సుజాత, స్వప్న, జంగారెడ్డి, లింగారెడ్డి, వెంకటేష్, వినోద్‌రెడ్డి, పూజల లక్ష్మణ్, నరేందర్, మల్లేష్, అన్వర్ పాషా, నాగూర్‌పాషా, మల్లికార్జున్, నరసింహారెడ్డి, వసంతకుమార్, సురేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఉప్పల్ బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

## జిల్లెలగూడ శ్రీవారి హుండీ ఆదాయం రూ.1,14,300

**సరూర్‌నగర్, మే 20 ప్రభాతవార్త:** ఉత్తర ద్వారం గల అరుదైన దేవాలయంగా ప్రసిద్ధి చెందిన మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడలోనున్న పురాతనమైన శ్రీ మత్స్యావతార వెంకటేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.1,14,300 వచ్చింది. మంగళవారం ఆలయ ఇఓ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పరిశీలకునిగా వచ్చిన ఎండోమెంట్ ఇఓ మురళీకృష్ణ, స్థానిక మాజీ కార్పొరేటర్ బొక్క రాజేందర్‌రెడ్డి, ఆలయ మాజీ ధర్మకర్తలు బొమ్మరబోయిన యాదగిరి ముదిరాజ్, పోరెడ్డి జంగారెడ్డి, చింతపట్ల జ్ఞానేశ్వరచారిల సమక్షంలో హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు అదే విధంగా అంతకు ముందుకు సంబంధించి హుండీ ఆదాయం మొత్తం రూ.1,14,300 వచ్చింది. ఈ మేరకు నగదు మొత్తాన్ని ఆలయానికి సంబంధించిన బ్యాంకు ఖాతాకు జమ చేశారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి డింగరి రామాచారి, పలువురు పూజారులు, ఆలయ సిబ్బంది, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.


బొక్క రాజేందర్‌రెడ్డి సమక్షంలో హుండీ ఆదాయం లెక్కిస్తున్న పూజారులు, సిబ్బంది, శ్రీవారి సేవకులు

## వీధి కుక్కలకు ఆహారం ఇవ్వడంపై అభ్యంతరం

### -చంపేస్తానని బెదిరించిన వ్యక్తిపై పీఠాధిపతి ఫిర్యాదు

**సరూర్‌నగర్, మే 20 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రశాంతిహిల్స్ రోడ్ నెంబర్ 5లోనున్న శ్రీ ద్వారకామాయి సాయి బాబా పీఠం వారు మానవతాదృక్పథంతో వీధి కుక్కలను ఆదరించి ఆహారం పెడుతుండడాన్ని జీర్ణించుకోలేని ఓ వ్యక్తి పీఠాధిపతి కుమారుడిని అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా కుక్కలను చంపుతానని బెదిరించాడు. ఈ నేపథ్యంలో తీవ్ర ఆవేదనకు గురైన పీఠాధిపతి శ్రీ గోపాలకృష్ణానంద స్వామీజీ మీర్‌పేట్ పోలీసుల దృష్టికి జరిగిన ఘటన విషయాన్ని తెచ్చి బాధ్యునిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వివరాల్లోకి వెళ్తే.. గత ఆదివారం రాత్రి 2774 అనే నెంబర్ గల మోటార్ సైకిల్‌పై పీఠం ముందు నుండి వెళ్తున్న ఓ గుర్తు తెలియని వ్యక్తి అక్కడ ఉన్న వీధి కుక్కలను గమనించి పీఠాధిపతి కుమారుడైన మల్లాది సాయిలలిత్‌ను బెదిరిస్తూ ఇక నుండి కుక్కలకు ఆహారం పెడితే వాటిని చంపేస్తానని దుర్భాషలతో బెదిరించాడు. దీంతో విషయం పీఠాధిపతి దృష్టికి వెళ్ళడంతో స్వామీజీ వెంటనే స్పందించి మీర్‌పేట్ ఎస్ఐలు శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌లకు సమాచారం ఇచ్చారు. భూతదయతో పశుపక్ష్యాదుల పట్ల కరుణ చూపుతూ వీధి కుక్కలకు ఆహారం పెడుతుంటే సంతోషించాల్సింది పోయి బెదిరింపులకు దిగడం మనస్థాపానికి గురి చేసిందని స్వామీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెలా వేలాది రూపాయలతో తమ పెంపుడు శునకాలతో పాటు వీధి శునకాలకు సైతం పౌష్టికాహారం అందిస్తుంటే తమను బాధపెడుతూ వాటిని చంపేస్తామని అనడం ఎంత వరకు సమంజసమని స్వామీజీ వాపోయారు. ఈ మేరకు సదరు వ్యక్తిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని స్వామీజీ ఎస్ఐలను కోరారు.

## మల్‌రెడ్డి రాంరెడ్డి చొరవతో టిజిఎస్‌ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం


రామ్ రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

**ఎల్‌బినగర్, మే 20 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి నేతృత్వంలో రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. జనవరి 28న జరిగిన టీజీఎస్‌ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ 11వ రాష్ట్ర మహాసభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మల్‌రెడ్డి రాంరెడ్డి, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ముద్దగోని రాంమోహన్ గౌడ్ లకు రాష్ట్ర కమిటీ తరఫున వారి సమస్యలను తెలియజేశారు. ప్రత్యేకంగా రెండు ముఖ్యమైన సమస్యలపై తీర్మానాలను సమర్పించారు. ఆర్టీసీ సిబ్బంది మరణించిన సందర్భంలో అదే రోజున దహన సంస్కార ఖర్చుల కోసం వారి కుటుంబానికి రూ. 30 వేలు మంజూరు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ ఆసుపత్రులలో, వారి భార్యాభర్తల ముఖపరిచయ (బయోమెట్రిక్) వేలి ముద్రల నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించాలని సూచించగా మల్‌రెడ్డి రాంరెడ్డి రవాణా శాఖ మంత్రి సంబంధిత అధికారులతో భేటీ అయి సమస్యలపై పూర్తి అవగాహన కల్పించి, వాటి అమలుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి మేరకు మే 16న ఆర్టీసీ ఎండీ వీసీ.సజ్జనార్ ఆయా అంశాలను అమలు చేయడానికి ఉత్తర్వులు జారీ చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. మల్‌రెడ్డి రాంరెడ్డి చొరవతో సమస్యలు పరిష్కారం కావడంతో శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ గౌరవ అధ్యక్షులు ముద్దగోని రాంమోహన్ గౌడ్, ఎండీ వీసీ. సజ్జనార్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు బీవీ. కోటయ్య, రాష్ట్ర కార్యదర్శి కె. సత్యం, కోశాధికారి ఎస్ కె.యూసుఫ్, కెఎన్. రెడ్డి, హైదరాబాద్ రీజియన్ అధ్యక్షులు పూస నర్సింహా, బీఆర్సీ గౌడ్, కె. శేఖర్, బీజేఎం.రెడ్డి, ఎండీ. కలిముల్లా పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవానికి ఆహ్వానం


ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న గుడి మధుసూధన్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, మే 20 ప్రభాతవార్త :** చిలుకానగర్‌లోని శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయం తృతీయ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆలయ కమిటి నేతలు గుడి మధుసూధన్‌రెడ్డి, పల్లె నర్సింగ్‌రావు, ఈరెల్లి రవీందర్‌రెడ్డి తదితరులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితోపాటు, బిఆర్ఎస్ సీనియర్ నేత నీలం రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ చిలుకేశ్వరగుట్టపై కొలువుదీరిన శ్రీ అభయాంజనేయస్వామి ఆలయం తృతీయ వార్షికోత్సవం సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు, వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి నేతలు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డితో అకారపు అరుణ్ బేటి


సిఎం రేవంత్‌రెడ్డితో బేటి అయిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అకారపు అరుణ్ తదితరులు

**ఉప్పల్, మే 20 ప్రభాతవార్త :** సిఎం రేవంత్‌రెడ్డితో ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అకారపు అరుణ్ పటేల్ మంగళవారం బేటి అయ్యారు. ఈ మేరకు సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి నియోజకవర్గంలో చేపడుతున్న వివిధ పథకాల గురించి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించేందుకు ఇప్పటి నుంచే కృషి చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి సూచించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజల కోసం పనిచేసే వారికి తగు గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు యూత్ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## రక్త మైసమ్మ ఆలయానికి సర్వ శ్రీనివాస్ విరాళం


రక్త మైసమ్మ ఆలయానికి ఆర్థిక సహాయం చేస్తున్న సర్వ శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

**రామంతాపూర్, మే 20 ప్రభాతవార్త :** రామంతాపూర్ రాంశంకర్‌నగర్‌లోని శ్రీ రక్త మైసమ్మ ఆలయానికి సోమవారం యాదవ సంఘం నేత సర్వ శ్రీనివాస్‌యాదవ్ రూ.ఒక లక్ష 11,116 విరాళం అందజేశారు. ఈ మేరకు ఆలయ కమిటి ప్రతినిధులు సుర్వి మురళీగౌడ్, బీరప్ప, చిత్తూర్ అశోక్‌చారి, రాము, దినేష్ తదితరులకు చెక్ అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సర్వ శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ తన కుమారుడు స్వర్గీయ రేవంత్ యాదవ్ జ్ఞాపకార్థం ఆలయానికి విరాళం అందజేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు వివిధ ప్రాంతాల్లోని ఆలయాలకు రూ.26లక్షల విరాళం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సర్వ శ్రీనివాస్‌ను పలువురు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆలయ కమిటి నేతలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేత సుక్క కిరణ్‌కు దళితరత్న అవార్డు


మంత్రి దామోదర రాజనరసింహా నుంచి దళిత రత్న అవార్డు అందుకుంటున్న సుక్క కిరణ్ తదితరులు

**ఉప్పల్, మే 20 ప్రభాతవార్త :** ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత సుక్క కిరణ్‌కు దళిత రత్న అవార్డు అందజేశారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహా నుంచి ఆయన అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సుక్క కిరణ్ మాట్లాడుతూ దళితుల హక్కుల సాధన కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకు అవార్డు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. సామాజిక సేవలను ఒక గుర్తింపు లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఎస్సీ సెల్ చైర్మన్ ఇటుక రాజు, ఎం.విజయ్, ఏపూరి సోమన్న, డి.సుదర్శన్ బాబు, రామచంద్ర, రవీందర్, జగన్, బాలకృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## లింగమయ్య గుట్టపై కటికిరెడ్డి శ్రీరాంరెడ్డికి సన్మానం


కటికిరెడ్డి శ్రీరాంరెడ్డిని సన్మానిస్తున్న యాదవ సంఘం నాయకుడు జెనిగె మల్లేష్ యాదవ్

**సరూర్‌నగర్, మే 20 ప్రభాతవార్త:** నాదర్‌గుల్‌లోని లింగమయ్య గుట్ట జాతర సందర్భంగా లింగస్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించిన గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి, మాజీ వార్డు మెంబర్ కటికిరెడ్డి శ్రీరాంరెడ్డిని యాదవ సంఘం నాయకుడు జెనిగె మల్లేష్ యాదవ్ ఘనంగా సన్మానించారు. ఉత్సవ నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఆలయాన్ని సందర్శించి లింగస్వామికి పూజలు చేసిన అనంతరం ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మర్రి జగన్మోహన్‌రెడ్డి, జెనిగె రమేష్ యాదవ్, తిరుపల్లి సుధాకర్ యాదవ్, మర్రి చిన్న నర్సింహారెడ్డి, వికె జంగాచారి, జి.రాజుచారి, కె.దేవేందర్‌రెడ్డి, కటికిరెడ్డి రఘునాథ్‌రెడ్డి, యాతం బిక్షపతియాదవ్, యాతం అంజయ్య యాదవ్, పాలుబాయి లక్ష్మణ్, దండు శ్రీశైలం పాల్గొన్నారు.

## లింగమయ్య గుట్ట జాతరలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్


లింగమయ్య గుట్టను సందర్శించి పూజలు చేసిన స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి: పక్కన టియుఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నర్సింహారెడ్డి తదితరులు


**సరూర్‌నగర్, మే 20 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలోని నాదర్‌గుల్ గ్రామ శివార్లలోనున్న పురాతన లింగమయ్య గుట్టపై జరుగుతున్న లింగస్వామి జాతర మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. టియుఎఫ్ఐడిసి ఛైర్మన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డితో కలిసి ఆలయాన్ని సందర్శించిన ఆయనకు శ్రీకృష్ణ యాదవ సంఘం వారు, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, వల్లపు సుభాన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న యష్పాల్ గౌడ్

**ఎల్‌బినగర్, మే 20 ప్రభాతవార్త:** హనుమాన్ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హనుమాన్ యువసేన అధ్యక్షుడు బోల్గం యశ్పాల్ గౌడ్ విజ్ఞప్తి యశ్పాల్ గౌడ్ మంగళవారం హనుమాన్ జయంతి పోస్టర్ ను కొత్తపేట డివిజన్ బిజెపి కార్యాలయం వద్ద ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యశ్పాల్ గౌడ్ మాట్లాడుతూ 22 మే గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా ఉదయం 6 గంటలకు హోమము, హనుమంతుని అభిషేకము, అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటలకు మోహన్ నగర్ గవర్నమెంట్ స్కూల్ వద్ద బిజెపి కార్యాలయం దగ్గర భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేస్తామని తెలిపారు. హనుమాన్ జయంతి వేడుకలలో మహిళలు, యువకులు, కాలనీ సంక్షేమ సంఘాలు, యువజన సంఘాలు, సీనియర్ సిటిజన్స్, హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, కిరణ్ కుమార్, గౌరవ షా, వినోద్, తరుణ్ సింగ్, వెంకటేష్, భావన్, సంప్రీత, విష్ణు, మల్లికార్జున్, చక్రిధర్ , బాబ్జి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలలో కార్పొరేటర్ పర్యటన


సమస్యను పరిశీలిస్తున్న పవన్ కుమార్

**ఎల్‌బినగర్, మే 20 ప్రభాతవార్త:** కాలనీలో ఉన్న సమస్యలు పరిష్కరించే విధంగా అధికారులు పాటిస్తే చర్యలు తీసుకోవాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకుడి పవన్ కుమార్ విజ్ఞప్తి చేశారు. కొత్తపేట డివిజన్ పరిధిలోని శివగంగ కాలనీలో మంగళవారం భారత్ నగర్ ఫేస్ 2, అంబేద్కర్ నగర్, శివగంగ కాలనీలో పర్యటించిన వాళ్ల సమస్యలను కార్పొరేటర్ పరిశీలించారు. భరత్ నగర్ లో బాక్స్ డ్రైనేజ్ నాళాలలో పూడికలు తీయడం, వర్షాకాలంలో కాలనీలలో వరద నీరు రాకుండా బాక్స్ డ్రైనేజ్ లైన్ నుంచి మురికి నీరు సజావుగా వెళ్ళేలా మొత్తం మట్టిని తీయాలని మున్సిపల్ ఏఈ షరీఫ్, వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు కు సూచించారు. శివగంగా కాలనీ, అంబేద్కర్ నగర్ లో విద్యుత్ తీగలు, వీధి దీపాలు, శానిటైజేషన్ సమస్యలను పరిశీలించారు. వెంటనే ఆ సమస్యలు పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు స్వామి, లక్ష్మీ పతి గౌడ్, కాలనీ జంగయ్య, చెన్నయ్య, పవన్, నాయకులు ఎలిమినేటి జంగా రెడ్డి, తోట మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని జోనల్ కమిషనర్‌కు వినతి

**ఎల్‌బినగర్, మే 20 ప్రభాతవార్త:** నియోజకవర్గ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా అవసరమని చర్యలు తీసుకోవాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను కలిసి నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను గురించి క్లుప్తంగా వివరించారు. వరద నీటి సమస్య, రోడ్లు, సీనియర్ సిటిజన్ భవనాలు, పార్కులు, ఆట స్థలాలు,నాగోల్ నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు, ప్రహరీ గోడల నిర్మాణం, జడ్జెస్ కాలనీలో స్థలం ఆక్రమణ, అయ్యప్ప కాలనీ, బండ్లగూడ చెరువుల సంరక్షణ, వీధి దీపాల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ, దోమల నివారణ కోసం చర్యలు, కామినేని దగ్గర ఉన్న మహనీయుల విగ్రహాలను ఎల్బీనగర్ చౌరస్తాకు మార్చాలని ఎమ్మెల్యే సూచించారు. అందుకు స్పందించిన జోనల్ కమిషనర్ దశలవారీగా సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ.అశోక్ రెడ్డి, ఈ.ఈ.లు. కార్తీక్,శ్రీనివాస్, రమేష్ బాబు, సీ.పి.శ్రీనివాస్ యాదవ్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ శాంసన్ తదితరులు పాల్గొన్నారు.


జోనల్ కమిషనర్ తో మాట్లాడుతున్న సుధీర్ రెడ్డి